ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 213 | పేజీలు: 5 | వెల: రూ.3/- | మంగళవారం 10 నవంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా నీళ్లు

పోలేపల్లి ఎల్లమ్మ తల్లిపై ఆన.. డిసెంబర్ నాటికి కొడంగల్ బీడు భూములు తడుపుతా

పచ్చని పంటలు పండేలా చేస్తా... ఎవడడ్డొచ్చినా తొక్కుకుంటూ కృష్ణా జలాలు తీసుకొస్తా

ఇక్కడి ప్రజలు అండగా ఉంప మోదీనైనా, కేడీనైనా ఎదిరిస్తా

సంక్రాంతి తర్వాత ప్రజాబలం పేరుతో ప్రజల్లోకి వస్తాం

అందరం కలిసి ఎల్‌నినోను ఎదుర్కొందాం.. పది జన్మలెత్తినా కేటీఆర్ రేవంత్ కాలేడు

లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్



హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

పోలేపల్లి ఎల్లమ్మ తల్లిపై ఆన అని.. డిసెంబర్ నాటికి కొడంగల్ కు కృష్ణా నీళ్లు తీసుకొచ్చి బీడు భూములను తడుపుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవడడ్డొచ్చినా తొక్కుకుంటూ వెళ్లి నీళ్లు తీసుకొచ్చి పచ్చని పంటలు పండిస్తానన్నారు. ఇక్కడి ప్రజలు అండగా ఉంటే మోదీనైనా, కేడీనైనా ఎదిరిస్తానని వ్యాఖ్యానించారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో సోమవారం ఏర్పాటు చేసిన రైతు బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం పేరుతో ప్రజల్లోకి వస్తామని.. అందరం కలిసి ఎల్‌నినోను ఎదుర్కొందామని పునరుద్ఘాటించారు. పది జన్మలెత్తినా కేటీఆర్ రేవంత్ కాలేడని ఫైరయ్యారు. బూర్గుల రామకృష్ణారావు నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది పాలమూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ఈ ప్రాంతంలో వలసలు ఆగలేదు. మన ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. మన పొలాలకు నీళ్లు అందించలేదు.. ఈ 75 ఏండ్లలో ఒకరిని అడిగే పరిస్థితే తప్ప కావాల్సింది చేసే సమయం రాలేదు. ఆనాడు పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించిన కెసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తారని నమ్మాం. తెలంగాణ రావాలని.. ..మిగతా 2లో



ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు

జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారమవుతుందని స్పష్టం చేసిన పీఎంఓ

శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలకు సహకరించేందుకు భారత్ సిద్ధమని వెల్లడి

యుద్ధాన్ని ముగించేలా ఇతర దేశాల నేతలతో భారత్ చర్చలు జరపాలని కోరిన జెలెన్‌స్కీ

న్యూఢిల్లీ, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది.

పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే 'మానవతా దృక్పథాన్ని' పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు. మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన ..మిగతా 2లో

ఏపీ, తెలంగాణలో వర్షాలు!

ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం

తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన

తెలంగాణలో క్రమంగా పెరుగుతున్న చలి తీవ్రత, పడిపోతున్న ఉష్ణోగ్రతలు

కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో కూడిన వర్షాలు!

గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం

హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)



బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇది ఏర్పడవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యానాం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మరోవైపు, తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఈశాన్య దిశ నుంచి వీస్తున్న పొడి గాలుల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 నుంచి 19 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి.

దిగొచ్చిన క్యాన్సర్ మందుల ధరలు



కొత్త ధరలు నేటి నుంచే అమలు

క్యాన్సర్ చికిత్సలో వాడే 1,364 రకాల ఔషధాల ధరలను భారీగా తగ్గించిన కేంద్రం

సవరించిన నూతన ధరలు నేటి నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి

ధరల తగ్గింపుతో బాధితులకు ఏటా రూ. 3,540 కోట్ల మేర కలగనున్న ఊరట

గరిష్ఠంగా 96.45 శాతం మేర తగ్గిన కీలక ఔషధాల ఎంఆర్‌పీ

నిబంధనలు ఉల్లంఘిస్తే 1800-111-255 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసే వెసులుబాటు

న్యూఢిల్లీ, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

దేశవ్యాప్తంగా క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ప్రాణాంతక క్యాన్సర్ చికిత్సలో అత్యంత కీలకమైన మందుల ధరలను భారీగా తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం సోమవారం (2026 నవంబర్ 9) నుంచి అధికారికంగా అమల్లోకి వచ్చింది. జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) క్యాన్సర్ నిరోధక మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేయడంతో, మార్కెట్లో లభించే దాదాపు 1,364 రకాల ఔషధ ఫార్ములేషన్ల గరిష్ఠ చిల్లర ధరలు (ఎంఆర్‌పీ) గణనీయంగా తగ్గాయి. నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎన్‌పీపీఏ ఈ చర్యలు చేపట్టింది. మొత్తం 85 ఫార్మా కంపెనీలకు చెందిన 121 రకాల క్యాన్సర్ ఔషధాలు ఈ తాజా ధరల తగ్గింపు పరిధిలోకి వచ్చాయి. వీటిలో 679 బ్రాండ్ల ధరలు ఏకంగా 50 శాతం కంటే ..మిగతా 2లో

పదేళ్లలోనే పెను మార్పు..

భారత్‌పై ప్రపంచ బ్యాంకు ప్రశంసలు

27.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గిన పేదరికం

తీవ్ర పేదరికం నుంచి బయటపడిన 49.6 కోట్ల మంది

భారత్ పురోగతిని ప్రశంసించిన ప్రపంచ బ్యాంకు


పేదల్లో 57 శాతం మంది ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోనే

2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరిన కుటుంబాల ఖర్చు

న్యూఢిల్లీ, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)



భారత్‌లో గత దశాబ్ద కాలంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచ బ్యాంకు ప్రశంసించింది. ఈ విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు భారత్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. 2011లో దేశంలో అత్యంత పేదరికంలో ఉన్నవారి సంఖ్య 27.1 శాతంగా ఉండగా.. 2023 నాటికి అది 2.6 శాతానికి తగ్గినట్లు ప్రపంచ బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. 'ది బిజినెస్ స్టాండర్డ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. భారత్ దాదాపు 49.6 కోట్ల మందిని తీవ్ర పేదరికం నుంచి బయటపడేసింది. అమెరికా, రష్యా దేశాల మొత్తం జనాభా కంటే ఇది ఎక్కువ. ప్రపంచంలో పేదరికం అత్యంత వేగంగా తగ్గిన దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందని నివేదిక పేర్కొంది.రోజుకు 4.2 డాలర్ల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకునే దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక ప్రమాణం ప్రకారం కూడా భారత్‌లో పేదరికం 2011లో 57.7 శాతం ఉండగా.. 2023 నాటికి 16.1 శాతానికి తగ్గింది. అయితే పేదరికాన్ని కొలిచే విధానాల్లో వచ్చిన మార్పులు కూడా ఈ గణాంకాలపై కొంత ప్రభావం చూపి ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా పేదరికం తగ్గుదల ఒకేలా లేదని నివేదిక తెలిపింది. ఉత్తరప్రదేశ్ నుంచి ..మిగతా 2లో



రూ.500 నోట్లను

రద్దు చేయాలి

పెద్ద నోట్ల అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చిన చంద్రబాబు

అమరావతి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

దేశంలో రూ.500 నోట్లను రద్దు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మరోసారి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో కేవలం రూ.100, రూ.200 విలువ కలిగిన కరెన్సీ నోట్లను మాత్రమే చలామణిలో కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి డిజిటల్ కరెన్సీపై సమర్పించిన నివేదికను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. పెద్ద నోట్లను రద్దు చేయాలనే అంశంపై తాను నిరంతరం మాట్లాడుతుంటానని స్పష్టం చేశారు. "రూ.500, రూ.1,000, రూ.2,000 నోట్లను పూర్తిగా రద్దు చేయాలి. కేవలం రూ.100, రూ.200 నోట్లను మాత్రమే ..మిగతా 2లో



తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

జిల్లా కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష

రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి 6 నెలల జైలు శిక్ష

రూ.2 వేల జరిమానా విధించిన హైకోర్టు

కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు నిర్ధారణ

60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశం

గడువు దాటినా స్పందించకపోవడంతో కలెక్టర్‌పై చర్యలు

2లో..

ఆంజనేయ స్వామికి ఆశ్వీయుజ అమావాస్య ప్రత్యేక అభిషేక పూజలు





జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9(ప్రభాత ఉదయం):

ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింత రేవుల గ్రామంలో 15వ శతాబ్దంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆశ్వియుజ అమావాస్య రోజు సోమవారం స్వామివారికి బ్రహ్మ ముహూర్తంలో పంచామృత అభిషేక పూజలు,ఆకు పూజలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించిన ప్రతి భక్తునికి పెద్ద చింత రేవుల అన్నప్రసాద ట్రస్ట్ వారిచే భక్తులందరికీ దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.స్వామివారికి భక్తులు దాసంగం రూపంలో భక్తి యుక్తంగా అన్నప్రసాదాన్ని సమర్పణ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించారు. భజనలు కీర్తనలు భక్తులు ఆలపించారు. కర్ణాటక ప్రాంతం నుండి వచ్చిన భక్తులు, మరియు భజన మండలి సభ్యులు ఆలయంలో ప్రత్యేక భజనలు చేశారు. రాత్రి వేళలో భక్తులు స్వామివారి సన్నిధిలో బస చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి, ఆద్య కిష్టా చారి, ఆద్య మద్వాచారి, పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ సభ్యులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు,మహిళలు చిన్నారులు వేలాదిగా పాల్గొన్నారు.

డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా నీళ్లు

మొదటి పేజీ తరువాయి...

కష్టాలు తీరాలని కనిపించిన దేవుడికల్లా దండం పెట్టాం.

నాకు అప్పు చేసే అలవాటు లేదు.. అబద్ధాలు అసలే చెప్పా

తెలంగాణ వచ్చినా.. ముఖ్యమంత్రిగా బాధ్యత ఇచ్చినా పాలమూరు జిల్లా గుండెలపై తన్ని గజ్వేల్ కు పోయిండు. భుజాలపై మోసిన పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లు పడావు పెట్టాడు. కక్షగట్టి పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్నాడు. ఇన్నేండ్లు ఏ దేవుడు మన కష్టాలు వినలేదు. 2023లో ముక్కోటి దేవతల ఆశీస్సులతో.. కొడంగల్ బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే అవకాశం దక్కింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ఏ ఒక్కరోజైనా సెలవు తీసుకోలేదు. పదేళ్లలో కేసీఆర్ 8 లక్షల 11 వేల కోట్లు అప్పు పెట్టి ఫామ్ హౌస్ లో పడుకున్నాడు.

నాకు అప్పు చేసే అలవాటు లేదు.. అబద్ధాలు చెప్పే అలవాటు అసలే లేదు.

ప్రభుత్వం ఉద్యోగుల కష్టాలు చూసి 11 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇవ్వాలని ఆలోచన చేశాం. 2024, జనవరి 1 నుంచి ప్రతీ నెల మొదటి తారీఖున జీతాలు పడుతున్నాయ్. ప్రతీ సంవత్సరం కేసీఆర్ అప్పులకు తప్పులకు 80 వేల కోట్లు చెల్లిస్తున్నాం.



కేసీఆర్ అప్పులకు తప్పులకు ఈ 34 నెలల్లో 2 లక్షల కోట్లకు పైగా చెల్లించాం. మాట్లాడాలి రమ్మంటే కెసీఆర్ రాడు. ఆయన తింటే కుంభకర్ణుడు.. పంటే బకాసురుడు.

గడ్డం సరే.. బుద్ధికి ఎన్నేండ్లో మరి..

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనులు మేం మొదలు పెడితే.. కెసీఆర్, కేటీఆర్ అడ్డుకుంటామంటున్నారు. కేటీఆర్ కు గడ్డం రావడానికి 50 ఏండ్లు పట్టింది. బుద్ధి రావడానికి ఎన్నేండ్లు పడుతుందో. పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే ఎన్నటికీ నక్క పులి కాదు. కేటీఆర్ నువ్ గడ్డం పెంచుకున్నా.. గడ్డం మోకాల్ల వరకు పెంచుకున్నా ఎన్నటికీ రేవంత్ కాలేవు. రేవంత్ రెడ్డి కావాలంటే గుండె ధైర్యం ఉండాలి. నమ్ముకున్న వారి కోసం నిలబడే తెగువ కావాలి. పది జన్మలు ఎత్తినా నువ్వు రేవంత్ రెడ్డి కాలేవు.

మేం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేసుకుంటే మీకు కడుపుమంట ఎందుకు? ఆనాడు కొడంగల్ బిడ్డలు చదువుకోవాలంటే పక్క జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సి ఉండేది. ఇవాళ కొడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా చేసి.. ఉన్నత చదువులకు కొడంగల్ వచ్చేలా చేసుకుంటున్నాం. కొడంగల్ అభివృద్ధి జరుగుతుంటే కొందరు ఏడుపులు మొదలు పెట్టారు. ఇవాళ 9 వేల కోట్లతో కొడంగల్ లో అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నాం.

రాబోయే రోజుల్లో వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి... అభివృద్ధి పథంలో నడిపిస్తాం. కొడంగల్ ప్రజలు అండగా ఉంటే ఢిల్లీలో మోదీనైనా, కేడీనైనా ఎదిరిస్తా.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా

నిరంతరం పనిచేసి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దే బాధ్యత నాది. ప్రజాబలంతో సునామీ సృష్టిస్తాం. ఆ సునామీలో మోడీ, కేడీ కొట్టుకుపోతారు. జర్నలిస్టులు అధైర్యపడొద్దు.. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది అని రేవంత్ హామీ ఇచ్చారు.

రూ.500 నోట్లను రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఉంచాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దుతో నగదు వినియోగాన్ని నియంత్రించి, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం ద్వారా అవినీతిని సమర్థవంతంగా అరికట్టవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తే సంపద సృష్టి, పేదరిక నిర్మూలన కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి.. ధన బలాన్ని పూర్తిగా నియంత్రించగలిగిందని చంద్రబాబు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం కూటమి విజయాన్ని మాత్రమే కాకుండా మంచి పాలన, సామాజిక న్యాయం, నూతన నాయకత్వం, ప్రజాస్వామ్య విలువల పట్ల ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయేకు ప్రజా మద్దతు మరింత పెరిగిందని ఆయన వివరించారు.

పట్టణ స్థానిక సంస్థలు, పరిషత్ ఎన్నికలు రెండింటినీ కలిపి ఎన్డీయే కూటమికి 58.9 శాతం ఓట్లు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన 55.3 శాతం ఓట్లతో పోలిస్తే ఇది 3.6 శాతం పెరిగిందన్నారు. ఇదే సమయంలో వైసీపీ ఓట్ల శాతం 39.81 శాతం నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, అంటే 6.25 శాతం తగ్గిందని చెప్పారు. ఫలితంగా స్థానిక సంస్థల పోరులో కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల తేడా 25.34 శాతంగా నమోదైందని వివరించారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 59.9 శాతం ఓట్లు సాధించగా, వైసీపీకి కేవలం 34.3 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సీఎం తెలిపారు. పట్టణాల్లో కూటమి ఏకంగా 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమికి 57.6 శాతం, వైసీపీకి 39.7 శాతం ఓట్లు దక్కగా.. కూటమి 87.5 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేసిందని చెప్పారు. కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల వ్యత్యాసం పట్టణాల్లో 25.6 శాతంగా, గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంగా ఉందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 659 జడ్పీటీసీ స్థానాల్లో కూటమి ఏకంగా 575 స్థానాలను కైవసం చేసుకుందని ముఖ్యమంత్రి చెప్పారు. మొత్తం 28 జిల్లాల్లో 27 జిల్లాల్లో కూటమి పూర్తి ఆధిపత్యం సాధించిందని, ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే వైసీపీ అధిక జడ్పీటీసీ స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. ఏడు జిల్లాల్లో వైసీపీ ఒక్క జడ్పీటీసీ సీటును కూడా గెలవలేకపోయిందని వివరించారు. అలాగే, 9,818 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి 7,803 స్థానాలను గెలుచుకుందని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మండల పరిషత్ అధ్యక్ష పదవులు కూటమికే దక్కనున్నాయని తెలిపారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించిందని చంద్రబాబు పేర్కొన్నారు. మొత్తం 100 మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవుల్లో కూటమి 94 స్థానాలను గెలుచుకుంది. ఇందులో 13 మేయర్ స్థానాల్లో 12 స్థానాలు, 87 ఛైర్‌పర్సన్ స్థానాల్లో 82 స్థానాలు కూటమి ఖాతాలో పడ్డాయి. పార్టీల వారీగా చూస్తే తెలుగుదేశం పార్టీ 70, జనసేన 20, బీజేపీ 4 మేయర్/ఛైర్‌పర్సన్ స్థానాలను దక్కించుకున్నాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) గెలుచుకుంది. 100 పట్టణ స్థానిక సంస్థల్లో 95 చోట్ల కూటమి కౌన్సిల్ మెజారిటీ సాధించగా, 16 మున్సిపాలిటీల్లోని అన్ని వార్డులనూ క్లీన్ స్వీప్ చేసింది. మరోవైపు, వైసీపీ కేవలం నాలుగు పట్టణ స్థానిక సంస్థలను, 558 వార్డులను మాత్రమే గెలుచుకుందని, 22 పట్టణాల్లో ఒక్క వార్డు కూడా గెలవలేకపోయిందని ముఖ్యమంత్రి తెలిపారు.

పదేళ్లలోనే పెను మార్పు..

మొదటి పేజీ తరువాయి...

పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న ప్రాంతంలోనే దేశంలోని పేదల్లో 57 శాతం మంది నివసిస్తున్నట్లు వెల్లడించింది.పేదరికం తగ్గడానికి ప్రధానంగా ఆర్థిక వృద్ధి, వినియోగం పెరగడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం, సామాజిక భద్రతా పథకాలు దోహదపడ్డాయని నివేదిక వివరించింది. 2022-25 మధ్య భారత్ సగటున ఏటా 7 శాతానికి పైగా ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. 2015లో 1.24 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న కుటుంబాల ఖర్చు 2025 నాటికి 2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడం కూడా పేదరికం తగ్గుదలకు తోడ్పడింది. 2014-24 మధ్య దేశంలో 17 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించినట్లు నివేదిక పేర్కొంది. సగటున ఏటా 1.7 కోట్ల ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగిత రేటు 2015లో 7.6 శాతంగా ఉండగా.. 2025 నాటికి 4.2 శాతానికి తగ్గింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో డిజిటల్ విధానాల విస్తరణ, మహిళా కేంద్రిత పథకాలు, వ్యవసాయం, గ్రామీణ రంగాలకు మద్దతు, సామాజిక భద్రతా కార్యక్రమాల విస్తరణ కూడా పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని నివేదిక వివరించింది.

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

జిల్లా కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష

హైదరాబాద్, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)



కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. రూ.2 వేల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశించింది. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేసింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్లను తొలగించాలంటూ బాధితులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని 2025 ఆగస్టులో కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది. 60 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. అయితే గడువు ముగిసినా కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బాధితులు 2025 అక్టోబరు 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతే అధికారులు స్పందించారు. బాధితులకు నోటీసులు జారీ చేసి, 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించారు. అనంతరం జులై 8న మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు ఇచ్చారు. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు స్పందించడం, కోర్టు ఆదేశించిన గడువులోగా నిర్ణయం తీసుకోకపోవడంపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకంగానే కలెక్టర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని నిర్ధారించింది. ఐఏఎస్ స్థాయి అధికారి న్యాయస్థానం ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేస్తూ ఆరు నెలల జైలు శిక్ష విధించింది.



కబ్జా కోరల్లో రాజుల కాలం నాటి పురాతన కందకం!

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9(ప్రభాత ఉదయం)

గద్వాల పట్టణంలోని ఎంఏఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ రోడ్డులో రాజుల కాలం నాటి పురాతన కందకం ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కందకాన్ని క్రమంగా ఆక్రమిస్తూ షాపులు, ఇళ్ల నిర్మాణాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్పందన లేదని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. పట్టణ చారిత్రక ఆనవాళ్లు కనుమరుగవుతున్నా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కందకం హద్దులు గుర్తించి ఆక్రమణలను అడ్డుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

మొదటి పేజీ తరువాయి...

విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబూదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు. "ఇది యుద్ధాన్ని కొనసాగించాల్సిన సమయం కాదు.. ముగించాల్సిన సమయం అని రష్యా నాయకత్వంతో సహా అందరికీ ప్రధాని మోదీ గతంలో పలుమార్లు స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి ముగింపు పలికేలా భారత్ తన వంతుగా ఎలాంటి చర్యలు తీసుకోగలదో గుర్తించడం, ఇతర దేశాల నాయకులతో సంప్రదింపులు జరపడం ఎంతో కీలకం" అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. నల్ల సముద్రంలో నిలిచిపోయిన ధాన్యపు ఎగుమతులు, ఆహార భద్రత అంశంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. ఆహార రవాణా కారిడార్ల పునరుద్ధరణలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో భారత్ చేసే ప్రయత్నాల కోసం తాము ఎదురుచూస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సముద్ర మార్గాలను అడ్డుకోవడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థతో పాటు వివిధ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఈ సంక్షోభ పరిష్కారం కోసం భారత్ నిరంతరం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. పౌర నౌకలు మరియు నావికులపై దాడులు జరగకుండా చూడటం, నల్ల సముద్రం ద్వారా ధాన్యపు ఎగుమతులను పునరుద్ధరించడం, అలాగే ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగకుండా చూడటం అనే మూడు ప్రధాన అంశాలపై భారత్ రష్యా, ఉక్రెయిన్ మరియు యూరప్ దేశాలతో చర్చిస్తోందని తెలిపారు.



దిగొచ్చిన క్యాన్సర్ మందుల ధరలు

మొదటి పేజీ తరువాయి...

ఎక్కువగా తగ్గగా, కొన్ని మందులపై అత్యధికంగా 96.45 శాతం వరకు తగ్గింపు నమోదైంది. ఈ కీలక నిర్ణయం ద్వారా దేశవ్యాప్తంగా క్యాన్సర్ బాధితులకు మందుల కొనుగోలుపై ఏటా సుమారు రూ. 3,540.38 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గనుందని అధికార వర్గాలు వెల్లడించాయి. దాదాపు 20 రకాలకు పైగా క్యాన్సర్ల చికిత్సలో ఉపయోగించే కీలకమైన ఇమ్యునోథెరపీ మరియు ఇతర ప్రాణరక్షక ఔషధాల ధరలు దిగివచ్చాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ చికిత్సలో వాడే 'అనస్ట్రోజోల్' (10 మాత్రలు) పాత ధర రూ. 695.76 ఉండగా, అది ఇప్పుడు కేవలం రూ. 73కే అందుబాటులోకి వచ్చింది. డాక్టర్ రెడ్డీస్‌కు చెందిన 'అజాసైటిన్' ఇంజెక్షన్ ధర రూ. 6,337 నుంచి రూ. 1,495.04కు తగ్గింది. అబోట్ సంస్థకు చెందిన 'బెవాసిజుమాబ్' (4 ఎంఎల్) ఇంజెక్షన్ పాత ధర రూ. 21,767.70 కాగా, తాజా మార్గదర్శకాలతో అది రూ. 5,930.13కు లభించనుంది. అలాగే ఆర్‌పీజీ లైఫ్ సైన్సెస్‌కు చెందిన 'డెబ్రుమాబ్ 60 ఎంజీ' ఇంజెక్షన్ ధర రూ. 22,031.25 నుంచి రూ. 5,941కి, 'ఎనుటా' క్యాప్సూల్స్ (28 మాత్రలు) ధర రూ. 6,578.20 నుంచి రూ. 2,232కు పడిపోయాయి. వీటితో పాటు ఎర్లోటినిబ్, ఫ్లుడారాబిన్, ఫుల్వెస్ట్రాంట్ వంటి పలు కీలక ఔషధాల ధరలు కూడా భారీగా తగ్గాయి. సవరించిన ధరలను రిటైలర్లు, డీలర్లు, ఆసుపత్రులు మరియు మెడికల్ దుకాణాలు తమ ప్రాంగణాల్లో బోర్డులపై, అలాగే తమ వెబ్‌సైట్లలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని అధికారులు ఆదేశించారు. నూతన ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని తేల్చిచెప్పారు. ఈ నిబంధనల అమలును రాష్ట్ర ఔషధ నియంత్రణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. వినియోగదారులు సవరించిన ధరల వివరాలను ఔషధ ప్యాకెట్లపై చూసుకోవడంతో పాటు 'ఫార్మా సహీ దామ్' మొబైల్ యాప్ లేదా ఎన్‌పీపీఏ వెబ్‌సైట్ ద్వారా ధ్రువీకరించుకోవచ్చు. ఒకవేళ ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయిస్తే, బాధితులు 'ఫార్మా జన్ సమాధాన్' పోర్టల్ ద్వారా గానీ, లేదా ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 1800-111-255 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

ప్రజా పాలన - మహిళల అభివృద్ధి అంటున్న ముఖ్యమంత్రి గారూ....
వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న సంఘటనలపై జోక్యం చేసుకోండి



తేజ శ్రీ కి మద్దతుగా అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు



తేజ శ్రీ కి మద్దతుగా మాట్లాడుతున్న మహిళా ఉద్యోగులు



ఉద్యోగులను భయపెడుతున్న వైస్ ఛాన్సలర్ ను

విచారణ కొనసాగే వరకు ఆ పదవి నుంచి తప్పించాలి : ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ పై చేసిన ఆరోపణ లపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందించి విచారణ జరిపించాలని టీచింగ్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, పీహెచ్డీ స్కాలర్స్ విజ్ఞప్తి చేస్తున్నారు. విచారణ జరిగే వరకు వైస్ చాన్సలర్ ను ఆ బాధ్యతలనుంచి తప్పించాలన్నారు. తనను లైంగికంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వేదించాడని అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజ శ్రీ ఉమెన్ సేఫ్టీ వింగ్, డీజీపీ కార్యాలయం, గవర్నర్ కు ఫిర్యాదు చేసిందని గుర్తు చేశారు. అయినా స్పందన రాకుంటే ప్రెస్ మీట్ పెట్టి తన కు న్యాయం చేయాలని కోరిందన్నారు. ఓ మహిళ కు జరిగిన అన్యాయంపై స్పందించిన తాము ఆమెకు మద్దతు తెలుపుతున్నామన్నారు.

పాఠాలు చెప్పిన టీచర్ కు అండగా నిలబడితే బెదిరిస్తున్నారు : పీ హెచ్ డీ స్కాలర్ రాజ్ కుమార్:

తమకు పాఠాలు చెప్పిన ఓ మహిళ టీచర్ కు అన్యాయం జరిగిందని తెలిసి అండగా నిలబడితే కొందరు ప్రొఫెసర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని పీ హెచ్ డీ స్కాలర్ రాజ్ కుమార్ వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాలన్నారు.

తేజ శ్రీ సంఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలి : కె సునీత, అడ్మినిస్ట్రేవ్ ఆఫీసర్, జగిత్యాల వ్యవసాయ కళాశాల :

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మాట వినని మహిళా అధికారులను బదిలీ చేయడం సర్వ సాధారణమై పోయిందని జగిత్యాల వ్యవసాయ కళాశాల అడ్మినిస్ట్రేవ్ ఆఫీసర్ కె సునీత అన్నారు. వారానికి ఒకరిని బదిలీ చేస్తున్నారని, వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బాధ్యతలు చేపట్టాక ఇప్పటి వరకు 1156 మందిని బదిలీ చేశారన్నారు. తేజశ్రీ ని వైస్ చాన్సలర్ వేదించాడని తెలుసుకుని ఓ మహిళ గా



వరిపాలన భవనం వద్ద కు ర్యాలీగా....

ఆమెకు అండగా నిలవాలని మద్దతు పలుకడానికి వచ్చానన్నారు. వైస్ చాన్సలర్ ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ కు నేరుగా ఫోన్ చేయరని. ఒక వేళ ఏమైన పని ఉంటే ఆ డిపార్ట్మెంట్ హెడ్ కు చేసి చెప్పడం జరుగుతుందని గుర్తు చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి స్పందించి విచారణ కమిటీ వేయాలన్నారు.

నాకు తేజశ్రీ మూడు నెలలుగా చెబుతోంది : డాక్టర్ త్రివేణి

తేజశ్రీ ని వైస్ చాన్సలర్ ఫోన్ లో వేదిస్తున్నాడని, చాంబర్ కు పిలిచి ఇష్టానుసారంగా మాట్లాడాడని, నాకు మూడు నెలలుగా చెబుతుందని మైక్రో బయాలజీ విభాగం హెడ్ డాక్టర్ త్రివేణి తెలిపారు. తేజశ్రీ ది మైక్రో బయాలజీ విభాగం కాబట్టే తనకు చెప్పిందన్నారు. అయినా ఇది పెద్ద వాళ్ల విషయం అని నేను దాట వేస్తు వచ్చానన్నారు. ఇటీవల తేజశ్రీ వైస్ చాన్సలర్ పై ఫిర్యాదు చేస్తే కొందరు మహిళా ప్రొఫెసర్లు నీవే తేజశ్రీ తో ఫిర్యాదు చేపించావా అని నన్ను మానసికంగా వేదిస్తున్నారని వాపోయిం ది. నా గురించి కూడా తేజ శ్రీ తో వైస్ చాన్సలర్ అసభ్యంగా మాట్లాడని ఆమె చెప్పిందన్నారు. నేను 200 పేపర్లు పబ్లిష్ చేశానని, నాకు మూడు అవార్డులు వచ్చాయని. ఇప్పటి వరకు ఎవరి దగ్గరకు వెళ్లి నాకు ఆ పదవి ఇవ్వమని, ఈ పదవి ఇవ్వమని అడుగలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. మాది సైంటిస్ట్ కమ్యూనిటీ అని తమకు ఎవరితో సంబందాలు లేవని, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల లో చదువుకుంటున్న 1500 మంది పిల్లలు, ఉద్యోగులు, శాస్త్రవేత్తలు క్షేమంగా ఉండాలంటే ఈ సంఘటన పై పూర్తి స్థాయి లో విచారణ జరుపాలని ఆమె రోదిస్తూ తెలిపింది.

వర్శిటీ లో ఇలాంటి ఫిర్యాదులు వస్తే వెంటనే సస్పెండ్ చేస్తారు:



మాట్లాడుతున్న పీ హెచ్ డీ స్కాలర్ రాజ్ కుమార్

సులోచన, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టెక్నికల్ కార్యదర్శి :

వర్శిటీ లో గతంలో మహిళా ఉద్యోగులను ఎవరైన వేదిస్తున్నారని ఫిర్యాదు వచ్చిన వెంటనే వారిని సస్పెండ్ చేసి విచారణ జరిపించిన సంఘటన లు ఉన్నాయని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టెక్నికల్ కార్యదర్శి సులోచన తెలిపారు. వైస్ చాన్సలర్ పై ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో ఆయనపై కూడా విచారణ జరుపాలన్నారు. ఆయన లో ఎలాంటి దోషం లేకపోతే తిరిగి అదే పదవి లో కూర్చోబెట్టాలని కోరారు. తమకు వైస్ చాన్సలర్ పై ఎలాంటి కోపం లేదని, ఒక మహిళ కు జరిగిన అన్యాయం పైనే విచారణ జరుగాలని కోరుకుంటున్నామన్నారు.

ర్యాలీ :

వ్యవసాయ కళాశాల నుంచి వైస్ చాన్సలర్ చాంబర్ ఉన్న పరిపాలన భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ లో బాధిత అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్లా సౌజన్య, ఉపాధ్యక్షులు డాక్టర్ జె కమలాకర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రమేశ్, కోశాధికారి డాక్టర్ ప్రశాంత్, ఆల్ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు సామ అమృత్ రెడ్డి, వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ జయరాం, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం రాజు, సంయ క్త కార్యదర్శి జి పరమేశ్, ఉద్యోగులు డాక్టర్ భారతి భట్, అంజద్, సురేశ్, పీహెచ్ స్కాలర్ రాజ్ కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యాన రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు

ఉద్యాన వర్శిటీ ఉపకులపతి డా. దండ రాజిరెడ్డి

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం) :

ఉద్యాన రంగంలో విద్యార్థులకు అపారమైన ఉపాధి, స్వయం ఉపాధి మరియు పారిశ్రామిక అవకాశాలు ఉన్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో చివరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరు రోజుల సాఫ్ట్ స్కిల్స్ మరియు ఎంప్లాయబిలిటీ స్కిల్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి మాట్లాడుతూ, ఉద్యాన ఉత్పత్తులు అత్యంత త్వరగా పాడయ్యే స్వభావం కలిగి ఉంటాయని, వాటి కోత, సేకరణ, రవాణా, నిల్వ, ప్యాకింగ్, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ వంటి ప్రతి దశలో ప్రత్యేక శ్రద్ధ, నైపుణ్యం అవసరమని తెలిపారు. ఈ ప్రక్రియలన్నింటినీ సమర్థవంతంగా నిర్వహించడానికి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నిర్వహణ సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు ఎంతో కీలకమని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఉద్యానవన రంగానికి ప్రాధాన్యత పెరుగుతోందని, వాతావరణ మార్పులు, ఎల్నినో ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వంటి ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యాన పంటల సాగు,



ఉత్పత్తి, నాణ్యత పరిరక్షణ మరియు మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కళాశాలల్లో పొందిన సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అన్వయించుకుంటూ రైతులు, వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మరియు ప్రైవేట్ సంస్థలతో సమన్వయం చేసుకుని పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం, సమయపాలన, సంభాషణ నైపుణ్యాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మరియు వృత్తిపరమైన ప్రవర్తన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రైవేట్ మరియు కార్పొరేట్ రంగాల్లో ఉద్యాన ఉత్పత్తుల సేకరణ, నాణ్యత నియంత్రణ, సరఫరా గొలుసు నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతులు, రిటైల్ మార్కెటింగ్ మరియు అగ్రి-స్టార్టప్‌ల వంటి అనేక విభాగాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ప్రైవేట్ రంగంలో లభించే అవకాశాలను, స్వయం ఉపాధి మార్గాలను కూడా అన్వేషించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, కార్పొరేట్ మరియు ప్రైవేట్ సంస్థల్లో పనిచేయడం ద్వారా పరిశ్రమల అనుభవాన్ని, అవసరమైన నైపుణ్యాలను సంపాదించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సొంత వ్యాపారాలు, పరిశ్రమలు మరియు అగ్రి-స్టార్టప్‌లను స్థాపించి ఉద్యానవన రంగ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఉద్యోగాలు కోరుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగి, రైతులకు మరియు సమాజానికి ప్రయోజనం చేకూర్చే వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. జె. చీనా మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన దృక్పథాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగ, స్వయం ఉపాధి మరియు పారిశ్రామిక అవకాశాలను సమర్థవంతంగా అందిపుచ్చుకోగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎ. భగవాన్, పలువురు ప్రొఫెసర్లు, అధ్యాపకులు మరియు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



కాటేదాన్ లో చెలరేగిన మంటలు

కాటేదాన్‌లో అగ్నిప్రమాదం

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం)

దీపావళి పండుగ రోజు కాటేదాన్ చౌరస్తా లోని ఓ ప్లాస్టిక్ గోదాము లో మంటలు చెలరేగాయి. ఆ మంటలు పక్కనే ఉన్న అశిత ప్లైవుడ్ కంపెనీ కి అంటుకోగా ప్లై వుడ్ కంపెనీ లో తీవ్ర మంటలు చెలరేగాయి. పండుగ రోజు ఈ సంఘటన జరుగడంతో కాటేదాన్ లో కలకలం చెలరేగింది. పక్కన ఉన్న కంపెనీల వారు అప్రమత్తమై పోలీసులకు, అగ్నిమాపక శాఖ కు ఫిర్యాదు చేయడం తో ఐదు ఫైరింజన్లు వచ్చి మంటలను ఆర్పాయి. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు.

బాణసంచా నిప్పురవ్వలు పడటంతోనే....

కాటేదాన్ లోని ప్లాస్టిక్ కంపెనీ నిర్వాహకులు ఆదివారం పూజలు చేసి కార్మికులకు బోనస్ ఇచ్చి వెళ్లారు. అనంతరం దీపావళి బాణసంచా నిప్పు రవ్వలు ఎగిరివచ్చి ప్లాస్టిక్ గోదాము లో ఉన్న ప్లాస్టిక్ పై పడటం తో మంటలు చెలరేగాయి. అవి పక్కన ఉన్న ప్లైవుడ్ గోదాముకు వ్యాపించాయి. దీంతో కాటేదాన్ లో దీ పావళి పండుగ రోజు అలజడి చెలరేగింది. మైలారేవుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది తో పాటు మరో నాలుగు ఫైర్ స్టేషన్ ల నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పివేశాయి. 60 నుంచి 70లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని మైలార్ దేవుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రమాదంపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

పండుగ పూట ఓ ఇంట్లో విషాదం

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం)

అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 140 వద్ద ఉన్న ఓ వైన్ షాప్ వద్ద ఆదివారం మద్యాహ్నం 12 గంటలకు పాండురంగానగర్ బస్తీ కి చెందిన బొయ నాగరాజు (45) అనే వ్యక్తి మరణించాడు. నాగరాజు తో పాటు మరొ ముగ్గురు కలసి మద్యం త్రాగడానికి వచ్చారు. వైన్ షాప్ దగ్గర రూ 20 ల కోసం గొడవకు దిగారు. ఈ సమయంలో దుకాణం లో పని చేసే బన్నీ (22) నాగరాజు ను త్రోసివేయడంతో అతను క్రిందపడిపోయాడని, ఆ తర్వాత అతను మరణించాడని చెబుతున్నారు . నాగరాజు భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బన్నీ ని అరెస్ట్ చేసి రిమాండు కు తరలించామన్నారు.



నాగరాజు

వీసీని విచారణకు రావాలని కోరిన మహిళా కమిషన్

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం)

ఈ నెల 12న మద్యాహ్నం 12:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ కు విచారణ కు హాజరు కావాల్సిందిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కు సోమవారం నోటీసులు జారీ చేశారు. తన పట్ల వైస్ చాన్సలర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటు అదే విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ముసిని తేజశ్రీ ఈ నెల 7న మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసింది. దానిపై స్పందించిన మహిళా కమిషన్ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను విచారణ కు హాజరు కావాలని కోరింది. అదే సమయంలో తేజ శ్రీ కూడా విచారణ సమయంలో హాజరు కావాలని మహిళా కమిషన్ కార్యదర్శి కోరారు.

హిమాయత్ సాగర్ వద్ద ఆగి ఉన్న టస్కర్‌ను ఢీ కొట్టిన టాటా ఏస్ ఆటో

ప్రమాదంలో ముగ్గురు కార్మికులు దుర్మరణం

14 మందికి గాయాలు

బుద్వేల్, నవంబరు 9 (ప్రభాత ఉదయం) :

తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 18 వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న టస్కర్ వాహనాన్ని వెనుకాల నుంచి వేగంగా వచ్చిన టాటా ఏస్ ఆటో ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో 14 మంది గాయాలకు గురైనారు. ఈ సంఘటన శనివారం రాత్రి 12:30 నిమిషాలకు జరిగింది. వివరాలను రాజేం ద్రనగర్ ఎస్ఐ లు రాఘవేందర్, ప్రశాంత్ రెడ్డి లు వెల్లడించారు. మొయినాబాద్ సమీపంలోని భాస్కర మెడికల్ కాలేజీ లో పనిచేసే కార్మికులను ఆ సంస్థ వారు ముచ్చింతల్ లోని చిన జీయర్ స్వామీ ఆశ్రమం లో వారోత్సవాలు ఉన్న సందర్భంగా పెయింటింగ్ వేయడానికి, మొక్కలు నాటడానికి పంపించారు. శనివారం ఉ



హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు పై చెల్లా చెదురుగా పడి ఉన్న మృత దేహాలు

దయం టాటా ఎస్ ఆటో లో 17 మంది కార్మికులు ముచ్చింతల్ లోని చిన జీయర్ స్వామీ ఆశ్రమానికి వెళ్లారు. అక్కడ పనులు చేసి రాత్రి 11:30 గంటలకు అక్కడి నుంచి బయలు దేరి మొల నాబాద్ బాస్కర మెడికల్ కాలేజీ కి వస్తున్నారు. శనివారం రాత్రి



మృతుడు పెంటయ్య

12 గంటలకు పెద్ద గోల్కొండ ఎక్జిట్ వద్ద ఆటో జెటర్ రింగు రోడ్డు ఎక్కింది. వారు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ ఎగ్జిట్ 18 వద్ద దిగాల్సి ఉంది. వారు కొద్ది సేపట్లో జెటర్ దిగబోతుండగా హిమాయత్సాగర్ పోలీస్ అకాడమీ వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న టస్కర్ వాహనాన్ని టాటా ఏస్ ఆటో నడిపిస్తున్న బాకారం కు చెందిన నర్సింమ్మ (45) వెనుకాల నుంచి బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటో లో కూర్చుని ఉన్న బీహార్కు చెందిన సూరజ్ (41), మొయినాబాద్ సూరంగల్ కు చెందిన పెంటయ్య (64), ఒడిస్సా కు చెందిన లింగరాజు శెట్టి (38) కు తీవ్ర గాయాలై ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మరణించారు. ఆటో లో ప్రయాణిస్తున్న మిగతా కార్మికులు హనుమంతు (36), ఒడిస్సా కు చెందిన గౌతమ్ బటారా (46), ఉమేశ్, సంజయ్, ఎన్కెపల్లి కి చెందిన ప్రవీణ్ (24), హమీద్, ఒడిస్సా కు చెందిన తూను భద్రీ (43), చుంకి, దౌరారం, ఒడిస్సాకు చెందిన అరబిందో మహంతి (30), సత్య భత్రా (18), ఖమ్మం కు చెందిన తేజావత్ హరి (28), మధ్యప్రదేశ్ కు చెందిన శశి కుమార్లతో పాటు డ్రైవర్ గా ఉన్న నర్సింహ్మ (45)లకు గాయాలైనారు . వారిని చికిత్స నిమిత్తం నానక్రాంగూడ లోని అపోలో ఆసుపత్రి, లంగర్ హౌజ్ లోని రెనోవో ఆసుపత్రులలో చేర్పించి చికిత్స జరిపిస్తున్నారు. సంఘటన స్థలానికి రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఆర్ వెంకటేశ్ చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన సూరంగల్ కు చెందిన పెంటయ్య కుమారుడు రాజ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేం ద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు
శక్తివంచన లేకుండా పనిచేయాలి





బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి

బొల్లారంలో బిజెపి కోర్ కమిటీ సమావేశం

ప్రజా సమస్యలపై తీర్మానాలు

పటాన్ చెరు, నవంబర్ 9(ప్రభాత ఉదయం):

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నాయకత్వంలో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెలా నిర్వహించే మండల స్థాయి సమావేశాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి పిలుపు మేరకు ఈరోజు బొల్లారం సిఎంసి 272వ డివిజన్ కోర్ కమిటీ ముఖ్య సమావేశం విజయవంతంగా జరిగింది.బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బొల్లారంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, వాటి పరిష్కారానికి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని బిజెపి నాయకులు తీర్మానించారు. ఐటీసీ కంపెనీ నుంచి బొల్లారం గాంధీ బొమ్మ వరకు రోడ్డంతా గుంతలమయంగా మారిందని, వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఐటీసీ నుండి గాంధీ బొమ్మ వరకు మరియు హనుమాన్ టెంపుల్ నుండి మైలాన్ కంపెనీ వరకు వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కొత్త వీధిలైట్లను ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. పెన్షన్ పొందే కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు లేక వృద్ధులు, దివ్యాంగులు పడుతున్న అవస్థలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు, పేద ప్రజలు ఎక్కువగా ఉండే బొల్లారంలో ఇప్పటికీ ఈఎస్ఐ హాస్పిటల్ లేకపోవడం చాలా విచారకరమని, వెంటనే బొల్లారంలో ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కోర్ కమిటీ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు , నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా హాకీ పోటీల్లో
సైబరాబాద్ విజయం

పతకం సాధించిన కానిస్టేబుల్ యశ్వంత్‌ను అభినందించిన సీఐ సుధీర్ కుమార్

పటాన్ చెరు, నవంబర్ 9(ప్రభాత ఉదయం):



వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ -- 2026 పోటీలు ఘనంగా ముగిశాయి. వరంగల్‌లోని కిట్స్ కళాశాల మైదానంలో జరిగిన హాకీ ఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ కమిషనరేట్ జట్టుపై సైబరాబాద్ కమిషనరేట్ జట్టు 4-0 తేడాతో ఘన విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కె. యశ్వంత్ అద్భుత ప్రతిభ కనబరిచి పతకం కైవసం చేసుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి పతకం సాధించిన కానిస్టేబుల్ యశ్వంత్‌ను ఐడీఏ బొల్లారం పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించి డిపార్ట్‌మెంట్‌కు మంచి గుర్తింపు తీసుకురావడంపై పోలీస్ సిబ్బంది, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.



జాతీయస్థాయి విలువిద్య పోటీలకు
“అల్ఫోర్స్” విద్యార్థిని ఎంపిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం):

హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్లో నిర్వహించబడిన ఎస్ జి ఎఫ్ ఐ అండర్ -19 విభాగంలో విలువిద్య పోటీలలో మా “అల్ఫోర్స్” విద్యార్థిని కూన వందన రెండవ స్థానంలో నిలిచినది. అంతే కాకుండ డిసెంబర్ మాసంలో మహారాష్ట్రలోని అమరావతిలో నిర్వహించబడే జాతీయస్థాయి విలువిద్య పోటీలకు కూడ ఎంపిక కావడం జరి గిందని అన్నారు.బాల్యం నుండి విలువిద్య పై పట్టు సాదించిన కుమారి వందన తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి పోటీలలో స్థానం సంపాదించుకోగలిగిరని. ఎస్ జి ఎఫ్ ఐ లో రెండవ స్థానం సాదించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మా విద్యార్థినిని నేను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. జాతీయస్థాయి పోటీలలో రాణించాలన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి
సంపూర్ణ సహకారం అందిస్తా: వి. నరేందర్ రెడ్డి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం):



కరీంనగర్ రూరల్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఈరోజు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు “అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల స్వయం ఉపాధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తానని, వారికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తానని, విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ విద్యా ప్రమాణాల పెంపునకు సహకరిస్తానని తెలిపారు.మౌలిక వసతులు -- ఆరోగ్యం -- పరిశుభ్రతకు ప్రాధాన్యతప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన ఆరోగ్య భద్రత, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం – తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని వారు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ వారు విద్యారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం చురుకుగా పాల్గొంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండటం అభినందనీయమని అన్నారు. ఆయన అనుభవం, సలహాలు, సూచనలు, సహకారంతో తమ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన వారిని సర్పంచులు ఘనంగా సన్మానించగా, ఆయన కూడా విచ్చేసిన సర్పంచులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దుబ్బపల్లి సర్పంచి ఎం ప్రశాంత్ రెడ్డి, బి. లక్ష్మణ్ ,ఎస్. కమలాకర్ , టి. రాజు ఎలబోతారం, జి. తిరుపతిరెడ్డి -- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో
నిర్లక్ష్యం వహించొద్దు..!

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు తక్షణమే స్పందించాలని, పరిష్కారంలో జాప్యం చేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 26 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 7 దరఖాస్తులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



స్మశానంలో దీపావళి వేడుకలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం):

దీపావళి పండగ అంటే ఇల్లంతా దీపాలు,చిన్నపిల్ల కేరింతలతో చాలా సందడగా ఉంటుంది. ఇంటి చుట్టుపక్కల వారితో కలిసి టపాసులు కాలుస్తూ..ఎంతో సందడిగా ఉంటుంది. దీపావళి అంటే సాధారణంగా ఇళ్లలోనే చేసుకోవడం చూస్తుంటాం. కానీ ఒకచోట మాత్రం స్మశానంలో దీపావళి వేడుకలను నిర్వహించుకుంటారు. అసలు స్మశానంలో దీపావళిని ఎందుకు జరుపుకుంటారో ఈ కథనంలో తెలుసుకుందాం .కరీంనగర్ జిల్లాలోని కార్ఖానా గడ్డలో రెండు స్మశానాలు ఉన్నాయి..ఎక్కడ కూడా ఇలాంటి వేడుకలు కనబడవు. కేవలం ఖర్ఖానగడ్డ స్మశాన వాటికలు మాత్రమే దీపావళి పర్వదినం సందర్భంగా పెద్దలను స్మరించుకుంటు వారికి నివాళులర్పిస్తారు.



కరీంనగర్ నగరపాలక సంస్థ సమగ్ర
అభివృద్ధికి కృషి చేస్తాం

కేంద్రమంత్రి బండి సంజయ్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం):

కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా యుఐడిఎఫ్ నిధులు రూపాయలు నాలుగు 15 కోట్ల ఎం జి ఎఫ్ నుంచి 34 లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు ఇందులో 46వ డివిజన్ రామ్ నగర్ ప్రాంతానికి రూపాయలు ఒకటి పాయింట్ ఐదు కోట్లు 26వ డివిజన్ బుట్టి రాజారాం కాలనీ సుభాష్ నగర్ ముదిరాజ్ కాలనీ కి రూపాయలు కోటి 23వ డివిజన్ రెడ్డి ఫంక్షన్ హాల్ రోడ్డు ప్రాంతంలో పలు పనులకు రూపాయలు 65 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ కమిషనర్ ప్రపోజ్ దేశీ డిప్యూటీ మేయర్ సునీల్ రావు గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితర నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

బాలాజీనగర్‌లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్‌తో పాటు అన్నసమారాధన నిర్వహణ -- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ పర్యవేక్షణలో బాలాజీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేసి కేక్ కటింగ్‌తో పాటు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య విప్ పట్నం మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి , సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆరు గ్యారెంటీల ద్వారా అర్హులైన పేద మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ ఫలాలను అందిస్తుందని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల ఉచిత విద్యుత్ రైతు సంక్షేమ పథకాలు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. నూరేళ్ల ప్రజలకు సేవలు ముఖ్యమ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన శాసనసభ అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోటి రెడ్డి, తూము వినయ్, మనోజ్ కుమార్, చును పాషా, గంధం రాజు, ధర్మారావు, అబ్దుల్ బాకీ, ప్రవీణ్, సుంకన్న, అశోక్ ముదిరాజ్, గోవింద్ గౌడ్, కృష్ణా రాజ్‌పుత్, జహంగీర్, అక్బర్, జుబేర్, తబ్రేజ్, కళ్యాణ్, స్వరూప గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

కార్మికులకు టపాసులు పంచి, అన్నదానంలో పాల్గొన్న సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, నవంబరు 9 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలో గాయత్రి నగర్ విభాగం పర్వత్ నగర్‌లో సీనియర్ నాయకులు సుంకన్న, బాలాజీ నగర్‌లో విభాగ మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ధ్య కార్మికులకు టపాసులు పంచి పెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. రంగమేదైనా విజయం ఆయన సొంతం, ప్రజా శ్రేయస్సే ఆయన ఆనందం, చిరస్థాయిగా నిలిచిపోయే కీర్తి సంతకం మీ నాయకత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ విభాగ అధ్యక్షులు రాజేష్ గౌడ్, సీనియర్ నాయకులు జహంగీర్, గంధం రాజు, మొయినుద్దీన్, ఆది రెడ్డి, బచ్చు మల్లి, అక్బర్, కనకయ్య ముదిరాజ్, సురేందర్, మహేష్, పల్లపు వేణు, లక్ష్మి నారాయణ, మహిళా నాయకురాళ్లు ఝాన్సీ, కృష్ణ రాజ్‌పుత్, స్వరూప గౌడ్, మారుతీ, సుజాత, నాయకులు శంకర్ రాజ్‌పుత్, అంజి రెడ్డి, జిబిన్, మణికంఠ, పర్వత్ నగర్ సంక్షేమ సంఘం నాయకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పురేందర్ రెడ్డి

శాలువాతో ఘన సన్మానం.. మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు

కూకట్ పల్లి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటిని తొలగించి వెలుగులు నింపే పర్వదినమని, అదేవిధంగా ప్రతి ఒక్కరి హృదయంలో ఆనందం, ఆశ, సంతోషం అనే వెలుగులు నిండాలని అన్నారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పి. రాజేంద్ర పటేల్, సంజీవరెడ్డి, చందు సాగర్, ప్రవీణ్ సాగర్, మల్లయ్య, నాని తదితరులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అభిమానులు, వివేకానంద నగర్ డివిజన్ ప్రజలు, మిత్రులు, బంధువులు, పాత్రికేయ సోదరులు, కాలనీవాసులు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేకంగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఘనంగా ప్రారంభమైన పాగుంట వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన గద్వాల ఎమ్మెల్యే





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9(ప్రభాత ఉదయం):

కేటీదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలోని పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొని లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు సకాలంలో వర్షాలు కురిసి, మంచి దిగుబడులు, గిట్టుబాటు ధరలు లభించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉత్సవాలను సమష్టిగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకిబోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప , ఆలయ ఈఓ పురేందర్, గ్రామ సర్పంచ్ శారదమ్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,ఆలయ సిబ్బందిపాల్గొన్నారు.



రామాపురం శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఆలయ ధర్మకర్త బిజ్జుల సురేందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు ఏం భీమ్ రెడ్డి

శ్రీ భ్రమరాంబ సామేత రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు ప్రారంభం

కొత్తకోట, నవంబర్ 9(ప్రభాత ఉదయం)

కొత్తకోట మండలంలోని పామాపురం గ్రామ శివారులో గల శ్రీ భ్రమరాంబ సామేత రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా శ్రీ భ్రమరాంబ సామేత రామేశ్వర స్వామిఆలయం పల్లకి సేవ కార్యక్రమం లో వనపర్తి జిల్లా పామాపురం గ్రామంలో ఆలయ ధర్మకర్త, రిటైర్డ్ ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్ సి బిజ్జుల సురేందర్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు , రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ మూలమల్ల భీమిరెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చన్న యాదవ్, నాయకులు హేమ సుందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి భరత్ యాదవ్ పాల్గొన్నారు.



ప్రజల మధ్య పండుగ వాతావరణంలో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

కూకట్ పల్లి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ పరిధి పీజేఆర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పీజేఆర్ నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా, సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింతకాలం సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



గద్వాలలో అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్

రోడ్లపై తోపుడు బండ్ల ఆక్రమణలు

వాహనదారులకు తప్పని ఇబ్బందులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రభాత ఉదయం)

గద్వాల పట్టణంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. జనాభా, వాహనాల సంఖ్య పెరుగుతుండగా, మరోవైపు రోడ్లపై తోపుడు బండ్ల ఆక్రమణలతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పాతబస్టాండ్, వైఎస్ఆర్ చౌక్, గాంధీచౌక్, పాత కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో రోడ్లపై బండ్లు ఏర్పాటు చేసి పండ్లు, పూలు, కూరగాయలు విక్రయిస్తున్నారు. దీంతో రోడ్లు కుంచించుకుపోయి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైనే వాహనాలు నిలిపి కొనుగోళ్లు చేస్తుండటంతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. గతంలో అధికారులు తొలగించాలని ఆదేశించినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. మున్సిపల్, పోలీసు అధికారులు స్పందించి రోడ్ల ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608